## 12న ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రులు

**సిరిసిల్ల ప్రతినిధి (యదార్థవాది):** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల శివారులో నిర్మిస్తున్న వ్యవసాయ కళాశాల ప్రారంభానికి సిద్ధమైంది. 35 ఎకరాల విస్తీర్ణంలో 69.30 కోట్లతో ప్రభుత్వం ఈ కళాశాలను ఏర్పాటుచేసింది. 16 ఎకరాల్లో జీ ప్లస్ 2 పద్ధతిలో కళాశాల భవనం విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరు హాస్టళ్లు 19 ఎకరాల్లో వ్యవసాయ పరిశోధనా క్షేత్రం ఫాంలాండ్స్‌ను నిర్మించింది. అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ప్రయోగశాల సెమినార్ ఆధునిక లైబ్రరీ ఏర్పాటుచేశారు. ఈ నెల 12 వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తో కలిసి మంత్రి కే తారక రామారావు కళాశాల భవనం హాస్టల్స్ ను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ రఘునందన్ రావు రిజిస్ట్రార్ డాక్టర్ సుదీర్ బాబు వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ సీమ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్ర స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### ఇఫ్తార్ విందుల్లో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, ఏప్రిల్ 8 (యదార్థవాది):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్‌వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వీరన్నపేట హెచ్‌ఎన్ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం ఆధ్వర్యంలో, పాతతోటలో కౌన్సిలర్ చిన్న ఆధ్వర్యంలో, బోయపల్లిలో బి.ఆర్.ఎస్ పార్టీ మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. రంజాన్ మాస విశిష్టతను మంత్రి కొనియాడారు. సర్వమత సారం ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఎమ్ఐఎమ్ ఎమ్మెల్సీ మీర్జా రెహమత్ బేగ్ ఖాద్రీ షా, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు హాది, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల 36 కులాల రాష్ట్ర అధ్యక్షులు యం.యస్ నరహరిని మహాత్మ జ్యోతిబాపూలే ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో యం.యస్ నరహరి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందున ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి గంగుల కమలాకర్ కి, సంబంధిత ఉన్నత బీసీ సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.**

*-తాండూరు, ఏప్రిల్ 8 (యదార్థవాది)*

## పూలే ఉత్సవ కమిటీ కన్వీనర్ గా లక్ష్మణరావు



**హైదరాబాద్, ఏప్రిల్ 8(యదార్థ వాది):** మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా తెలంగాణ ఎంబిసి సంచార జాతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బర్రోతు లక్ష్మణ్ రావును నియమించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ఎంబీసీ సంచార జాతుల నుండి తనను నియమించిన సిఎం కెసిఆర్, మంత్రులు గంగుల కమలాకర్, వి.శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, బిసి కమిషన్ చైర్మన్ వకుల భరణం కృష్ణ మోహన్, బిసి అధికార ప్రతినిధులకు, బిసి ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, సంబందిత శాఖల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ సంచార జాతుల ఎంబీసీలకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుస్తూ ఈనెల 11న జరిగే పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.



ముచ్కుంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ లో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ ఏనుగు.

*-ఘట్కేసర్, ఏప్రిల్ 8 (యదార్థవాది)*

---

డైరెక్టర్ నక్క గాంధీ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక మండలి డైరెక్టర్ నక్క గాంధీ మాట్లాడుతూ ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకునేందుకే నేరుగా ప్రజలతో మమేకమయ్యే బృహత్తర కార్యక్రమమే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం అని రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ నక్క గాంధీ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై శనివారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమా దేశంలో నక్క గాంధీ మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు రెండు వారాల వ్యవధిలో పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి గత ప్రభుత్వానికి, మన సీఎం జగనన్న సారథ్యంలోని పాలనకు, విధి, విధానాలకు ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లను వారి అనుమతితో తలుపులకు అతికించి, ప్రజాభిప్రాయాన్ని



సేకరించి, 8296082960 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. వైకాపా శ్రేణులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలన్నారు. జగనన్న సైన్యం అంతా ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మా నమ్మకం "నువ్వే జగనన్న" అనే నినాదం ప్రజల నుంచి వచ్చిందన్నారు. సీఎం జగనన్న పాలనలో పేద ప్రజల ఎదుగుదలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఈ కార్యక్రమం ద్వారా తిప్పికొట్టాలన్నారు. జగనన్న సంక్షేమ రథానికి అడ్డుపడే ప్రయత్నాలకు, కుట్రలు చేస్తున్న దుష్టశక్తులకు ఈ కార్యక్రమం ను విశ్వసిస్తున్నారా అని అడిగి తెలుసుకొని సీఎం. జగన్ ప్రభుత్వం పై సంతృప్తి వ్యక్తం చేసినందుకు జగనన్నకు మద్దతు ఇస్తున్నట్లు ధృవీకరిస్తూ రసీదు ఇచ్చి, వాళ్ల అనుమతితోనే జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను తలుపుకు అంటించి, సెల్ ఫోన్ కి స్టిక్కర్ అంటించారు. జగనన్నకు తమ మద్దతు తెలిపేందుకు 8296082960 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి పూర్తి మద్దతు తెలిపి జగనన్న ప్రభుత్వం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు, మండల జడ్పిటిసి కొమరవెల్లి గంగా భవాని, మండల పార్టీ కన్వీనర్ అవిర్నేనీ శేషగిరి, మండల ఎంపిపి యర్రగొర్ల నగేష్, కాకులపాడు కానుమోలు పెరికీడు గ్రామల సర్పంచ్ లు గ్రామ వార్డు నెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పార్టీ కార్యకర్తలు మండల స్థాయి నాయకులు బ్యాంకు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎస్ఐ అభ్యర్థుల రాత పరీక్ష

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్. సుబ్బరాయుడు



**కరీంనగర్, ఏప్రిల్ 8 (యదార్థవాది)** పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైఫండరీ క్యాడెట్ ట్రైనీ అభ్యర్థుల ఎంపిక పక్రియలో భాగంగా రాత పరీక్ష శనివారం రోజున ప్రశాంతంగా ముగిసింది. ఎస్ఐ అభ్యర్థుల రాత పరీక్ష కోసం కరీంనగర్, తిమ్మాపూర్, నుస్తులాపూర్ లో 18 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5.30 వరకు పరీక్ష కొనసాగింది. పటిష్ట పోలీసు బందోబస్తు: కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఐ అభ్యర్థుల రాత పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్‌నకు ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. నగరంలోని లాడ్జిలను తనిఖీ చేశారు. అభ్యర్థుల వేలిముద్రలను బయోమెట్రిక్ విధానం ద్వారా పరిశీలించారు. పరీక్ష కేంద్రాల ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లను పరీక్ష ముగిసేంతవరకు మూసి ఉంచారు. 12.784 మంది హాజరు శనివారం జరిగిన ఎస్ఐ అభ్యర్థుల రాత పరీక్షకు 12,784 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరైన అభ్యర్థుల శాతం 94.84, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సమర్థవంతంగా విధులను నిర్వహించిన వివిధ విభాగాలకు చెందిన పోలీసులను కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు అభినందించారు.

# నీటి ఎద్దడి నివారణకు.. వాటర్ ప్లాంట్ ల నిర్మాణం



**బొల్లాపల్లి, ఏప్రిల్ 8 (యదార్థవాది)** మండలంలోని, అయ్యన్నపాలెం గ్రామంలో జరిగిన డీవీ రమణారావు కుమారుడి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరికె పూడిసెల ప్రాజెక్టు గురించి నాయకుల అడగగా ఈ ప్రాజెక్టు సాధనకు ఎంతో కృషి చేస్తున్నామని, నిర్మాణంలో ముఖ్యమైన పర్యావరణ అనుమతులు రావాల్సి ఉందని వచ్చే నెలలో ఈ అనుమతులు ఇవ్వటనికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చి ఉన్నారని తెలిపారు. అనంతరం మండలంలోని గ్రామాల్లో నీటి సమస్య ఉన్న ప్రాంతాల గురించి అడగగా ఈ సమస్య పరిష్కారానికి వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేపిస్తున్నామని, ఇంకా ఎక్కడైనా సమస్య ఉంటే తన వద్దకు ప్లాంట్ల నిర్మాణం గురించి నాయకులు రావాలని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఎంపీ తరపున మంజూరైన సీఎం సహాయ నిధికి 1,10,000 చెక్కును లబ్దిదారు రాట్లావత్ మూర్తి అందజేశారు.

## పాడిపరిశ్రమకు ప్రోత్సాహం

### అవసరాలకు తగ్గట్లుగా ఉత్పత్తి పెంపుదల: తలసాని

**హైదరాబాద్,ఏప్రిల్8 (యదార్థవాది)** పాడి పరిశ్రమ రంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాడి పరిశ్రమ రంగాన్ని ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అవసరాలకు సరిపడ పాల ఉత్పత్తిని పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనానికి అధికారులతో కమిటీ నియమించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం తర్వాత అత్యధిక కుటుంబాలకు జీవనాధారంగా పాడి పరిశ్రమ రంగం ఉందన్నారు. ఇలాంటి ఎగ్జిబిషన్లు పాడి పరిశ్రమ అభివృద్ధికి ఎంతో దోహదపడుతాయన్నారు. జీవాల ఆరోగ్య పరిరక్షణపై పశుసంవర్ధక శాఖ ప్రత్యేక కార్యాచరణతో పని చేస్తుందని స్పష్టం చేశారు. జీవాల వద్దకే వైద్య సేవలు తీసుకెళ్ళే విధంగా సంచార పశువైద్యశాలలు పని చేస్తున్నాయన్నారు. పాడి రైతులకు లీటర్ పాలకు రూ. 4 నగదు ప్రోత్సాహకం అందిస్తున్నాం.. ఇలా ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదన్నారు. మూసివేత దశకు చేరుకున్న విజయ డెయిరీ రూ. 650 కోట్ల టర్నోవర్ కు చేరుకుంది. రూ. 1,000 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

## ఆయిల్‌పామ్‌కు అనుకూలంగా మన నేలలు

**వనపర్తి,ఏప్రిల్8 (యదార్థవాది)** ఆయిల్ పామ్ సాగుకు మన నేలలు అనుకూలం. రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. దేశంలో వంట నూనెల డిమాండ్ కు తగినంతగా నూనెగింజల సాగు లేదు. ఏటా రూ.80 వేల కోట్ల విలువైన పామాయిల్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. దేశంలో నూనె, పప్పుగింజలకు మార్కెట్‌లో డిమాండ్ ఉంది. మార్కెట్లో వంట నూనెల డిమాండ్ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన మేరకు 20 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వచ్చే జూన్ తర్వాత మూడు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుకు రైతులకు మొక్కలు సిద్ధమయ్యాయి. సంప్రదాయ పంటల సాగుతో నష్టపోతున్న రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు పండించాలని ఆయన సూచించారు.

## ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం

### టిజెఎస్ ఆధ్వర్యంలో నేడు అఖిలపక్షం

**గద్వాల,ఏప్రిల్8 (యదార్థవాది)** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజీ, తదనంతర పరిణామాలపై చర్చించేందుకు ఈ నెల తొమ్మిది ఆదివారం టీజేఎస్ ఆధ్వర్యంలో, పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించ నున్నట్లు పార్టీ జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్ తెలిపారు. సమావేశానికి టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆచార్య కోదండరాం హాజరవుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కోకన్వీనర్ భద్రప్ప, బీఎస్పీ గద్వాల ఇన్‌చార్జి ఎస్.వెంకట్ రెడ్డి, రవి, వెంకటస్వామి, వెంకట్రామి రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. సర్వీసు కమిషన్ నిర్వహించిన పరీక్ష ప్రశ్నపత్రాలు లీకేజీ కావడంతో లక్షలాది మంది నిరుద్యోగులు అభద్రతా భావానికి, ఆందోళనకు గురవుతున్నా ప్రభుత్వం నుంచి తగిన చర్యలు లేకపోవడం బాధ్యతా రాహిత్యమన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తగిన కార్యాచరణను రూపొందించడమే లక్ష్యంగా తమ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గద్వాలలో జరిగే సమావేశానికి అన్ని పార్టీ నాయకులు హాజరు కావాలని కోరారు. అదేరోజు సాయంత్రం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం, 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ ఉంటుందని తెలిపారు. దీంతో పాటు అప్పటి ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా ఉన్న నడిగడ్డలో కర్ణాటక రాష్ట్రం మాదిరిగానే 371-జే ఆర్టికల్ ఆధారంగా జోగులాంబ స్పెషల్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు డిమాండ్‌పై చర్చించనున్నట్లు తెలిపారు.

# ఏపిలో సంక్షోభంలో వ్యవసాయ రంగం

### పంటల కొనుగోలు..మద్దతు ధరలు లేవు

### మండిపడ్డ మాజీమంత్రి యనమల

**అమరావతి,ఏప్రిల్8 (యదార్థవాది)** ఏపీలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని టీడీపీ నేత,మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు ఆందోళన వ్యక్తం చేశారు. మద్దతు ధరలు లేవని, పండించిన పంటలు సరిగా కొనుగోలు చేయడం లేదన్నారు. వ్యవసాయం పట్ల ఇంత నిర్లక్ష్యం ఎప్పుడూ జరగలేదన్నారు. ఏ పంటకు మద్దతుధర లేక క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి వచ్చిందని తెలిపారు. 2019-20లో వ్యవసాయ ఉత్పత్తి 175 లక్షల టన్నులు ఉంటే.. ప్రస్తుతం 169 లక్షల టన్నులకు పడిపోయిందని విమర్శించారు. అగ్రికల్చర్ గ్రోత్ 2022-23లో 4.54 శాతానికి పడిపోయిందని తెలిపారు. ఆహార ధాన్యాల దిగుబడులు పెరిగాయంటూ సీఎం జగన్ అసత్యాలు చెబుతున్నారని తప్పుబట్టారు. సాగు విస్తీర్ణం తగ్గితే వృద్ధిరేటు ఎలా పెరిగిందో చెప్పాలని యనమల రామకృష్ణుడు ప్రశ్నించారు. దుక్కి నుంచి దిగుబడి వరకు, విత్తనం నుంచి విక్రయం వరకు, పొలం నుంచి ఫలసాయం వరకు రైతులను చేయి పట్టుకుని నడిపిస్తామన్న జగన్ సర్కార్.. ఈ ఏడాది వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెద్దగా పెంచలేదు. సాగు రంగానికి పెద్దగా ఊతం ఇవ్వలేదని వ్యవసాయ రంగ నిపుణులు పెదవి విరుస్తున్నారు. కొత్త పథకాల ఊసే లేని ఈ బ్జడెట్‌లో పాత పథకాలకూ అరకొరగానే నిధులు కేటాయించింది. వ్యవసాయంలో నష్టాలొచ్చి రైతు బలవన్మరణాలకు పాల్పడితే ఇచ్చే ఎక్స్‌గ్రేషియాలో పెంపుదల లేదు. నిధుల కేటాయింపు నామమాత్రంగానే చేసింది. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఎక్కువ భాగం కేంద్ర ప్రయోజిత పథకాల వాటాతోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. నిరుటి దాకా చాలా పథకాలను వినియోగించుకోని జగన్ సర్కార్ ఈ ఏడాది వాటికి రాష్ట్ర వాటా నిధులు కేటాయించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు 2023-24 బ్జడెట్‌లో రూ.41,436.29కోట్లు ప్రతిపాదించిన ప్రభుత్వం 2022-23 కంటే రూ.1,616.49 కోట్లు తగ్గించింది. వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ కింద 2023-24లో రూ.7,220 కోట్లు ఖర్చు చేయాలని ప్రతిపాదించింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.4,020కోట్లుగా ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అంటే కేంద్రం వాటా రూ.3,200 కోట్లుగా ఉంది. ఈ ఏడాది రూ.13,500 చొప్పున. 52.38 లక్షల మందికి రైతు భరోసా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ సుమారు 2లక్షల మంది కౌలు రైతులు, అటవీ భూ హక్కు సాగుదారులు, దేవాలయ మాన్యాల సాగుదారులకు మాత్రమే రూ.13,500 ఇస్తోంది. ఈ ఏడాది పంటల బీమాకు రూ.1,600 కోట్లు, విపత్తుల సహాయ నిధి కింద రూ.2 వేల కోట్లు ప్రతిపాదించిందన్నారు.

## మత్స్యకారులకు నైపుణ్య పరీక్షలు



**కొండపాక, ఏప్రిల్ 8 (యదార్థవాది)** కొండపాక మండలం బందారం గ్రామంలోని 56 మంది ముదిరాజ్ కుల సంఘ సభ్యులకు నూతనంగా మత్స్యశాఖ సభ్యత్వంకై గజ్వేల్ డివిజన్ మత్స శాఖ అధికారి వి.శ్రీనివాస్ రెడ్డి, ఫిషరీస్ ఇన్స్పెక్టర్ సురేష్ శనివారం బందారం గ్రామంలోని ఊర చెరువులో నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. మత్స్యశాఖ నైపుణ్య పరీక్షల్లో భాగంగా సభ్యులకు అధికారులు చెరువులో ఈదడం, వలలు అల్లడం, తెప్పపై వెళ్లడం, వల విసరడం, చేపలు పట్టే ఐదు రకాల పరీక్షలు నిర్వహించారు. మత్స్యశాఖలో సభ్యత్వం ఉంటేనే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని తెలిపారు. కావున సభ్యత్వం లేని మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రైబస మండల కోఆర్డినేటర్ల ర్యాగళ్ల దుర్గయ్య, బందారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీల వెంకటేష్, మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు నీల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి నీల బ్రహ్మం, కోశాధికారి రామస్వామి తదితరులు పాల్గన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఓ ఎస్ డి



**విశాఖపట్నం, ఏప్రిల్ 8(యదార్థ వాది)** మాడుగుల గ్రామంలో సుమారు రెండున్నర కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఓ ఎస్ డి ఏం.పోలీస్ నాయుడు శనివారం పరిశీలించారు. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మాడుగుల ఆర్ అండ్ బి బంగ్లా వద్ద సుమారు కోటిన్నర రూపాయలతో నిర్మిస్తున్న పంచాయతీరాజ్ అతిథి గృహాన్ని ఆయన ఎంపీపీ రామ ధర్మజతో కలిసి పరిశీలించారు. అతిథి గృహానికి శనివారం స్లాబ్ కార్యక్రమం పూర్తయింది.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ అధికారుల కాంట్రాక్టుతో ఓ ఎస్ డి మాట్లాడారు. నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. అనంతరం అర్బన్ కాలనీ టీచర్స్ కాలనీలో కోటి నాలుగు లక్షల రూపాయలతో జరుగుతున్న రహదారుల నిర్మాణ పనులను ఓఎస్డి పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గురమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు

### ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది, పూజారులు



**కారేపల్లి, ఏప్రిల్ 8 (యదార్థవాది)** కారేపల్లి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న చారిత్రాత్మకమైన గురమ్మ తల్లి జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. శనివారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురమ్మ తల్లిని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జాతర కు విచ్చేసిన ఎమ్మెల్యే ను ఆలయ సిబ్బంది, పూజారులు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం ఎమ్మెల్యేను ఆలయచైర్మన్‌పుట్టనాగేశ్వరావు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమా శంకర్, నాయకులు అజ్మీర వీరన్న, నరేష్ నాయక్, రఘు, కోటి, కుమార్, వీరన్న (చక్రం) తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు వరంగల్ నేతలు

### బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



**వరంగల్, ఏప్రిల్ 8 (యదార్థవాది)** హైదరాబాదు పరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో పాల్గొనడానికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్వర్యంలో హనుమకొండ జిల్లా నుండి భారీ కార్ల కాన్వాయ్‌తో జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసి బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ బయలుదేరి వెళ్లిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుజ్జుల మహేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పుల్యల రవీందర్ రెడ్డి,ఎస్సి మోర్చ అధ్యక్షులు జన్ను మధు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, కార్యలయ కార్యదర్శి చల్లా జైపాల్ రెడ్డి,గుంటి కుమారస్వామి, గాంకిడి శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ ఉపాధ్యాయ,ఆకుల శ్రీకాంత్, మధుచంద్ర యాదవ్, గందసిరి శ్రీకాంత్ రఘుపతి,కరుణాకర్, హరిబాబు, గాజుల సంపత్, పెద్ది మహేందర్ రెడ్డి అరణ్య రెడ్డి, మధు, జెండా రమేష్, వెంకట్ రమణ, అశోక్, రాజేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



**గౌతమ్ నగర్, ఏప్రిల్ 8 (యదార్థవాది)** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో మల్కాజిగిరి రైల్వే స్టేషన్ లో ఎం ఎం టి ఎస్ రైలును జెండా ఊపి, స్వాగతం పలికిన స్థానిక గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ నూర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కురుమలకు మాటిచ్చి తప్పిన చంద్రబాబు

### ఏపీ కురుమ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు



**తిరుపతి ఏప్రిల్ 8 (యదార్థవాది)** గత ప్రభుత్వం ఎన్నికల ముందు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిక మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో తమ ను ఎస్టి జాబితా లో చేరుస్తామని మాట ఇచ్చి , ఇచ్చిన హామీని చంద్రబాబు వమ్ము చేశారని, కానీ ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి తమకు అన్ని విధాలుగా పదవులిచ్చి, ఆదరిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ కురుబ కురుమ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్లో శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్ తమను ఆదరించినట్లే, కేంద్రం లో కూడా తమకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.తాము ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఈనెల 3,4 తేదీలలో చేసిన ధర్నా కార్యక్రమం విజయవంతమైందని తమ హక్కుల సాధనకై కేంద్రం మెడలు వంచైనా తాము విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం కార్యవర్గ కమిటీ నాయకులు రెడ్డి కుమార్ గౌడ్ శ్రీనివాసులు మంగిలి రెడ్డప్ప రుయా మల్లీ సుబ్బయ్య శివరాం రమణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్

### తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి



**ఏర్పేడు, ఏప్రిల్ 8 (యదార్థవాది)** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని తన స్వగ్రామమైన మన్నసముద్రం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంచుతూ అందరికీ సంక్షేమ పథకాలు సరిగా అందుతున్నాయా, మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అయ్యేందుకు మద్దతు ఇస్తారా అని తెలుసుకొని వారి స్పందనను నమోదు చేశారు. అనంతరం వారి అనుమతితో వారి ఇంటికి "జగనన్నే మా భవిష్యత్" స్టిక్కర్లను అతికించారు. మళ్ళీ సంక్షేమ సారధి జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయాని లేని పక్షంలో ఆగిపోతాయాని ఆయన అన్నారు.

## మోడీ సభకు తరలిన నాయకులు



**వినాయక నగర్, ఏప్రిల్ 8 (యదార్థవాది)** తెలంగాణ రాష్ట్రానికి వచ్చి 13వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రధాని మోడీ. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వినాయక నగర్ డివిజన్ నుండి కార్పొరేటర్ రాజ్యలక్ష్మి డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా వందలాది మంది కార్యకర్తలు అభిమానులు పెరేడ్ గ్రౌండ్ కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బూత్, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి, నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణకు అన్ని అభివృద్ధి పనులు రావడంతో ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేటర్ అన్నారు. వచ్చే ఎన్నికలలో కూడా బిజెపి ప్రభుత్వం అధిక మెజారిటీతో గెలుపు సాధిస్తుందని ఆమె అన్నారు.

## ఎల్లారెడ్డి భీమిరెడ్డికి నివాళులు



**ఉరవకొండ, ఏప్రిల్ 8 (యదార్థవాది)** ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కీర్తిశేషులు ఎల్లారెడ్డి భీమిరెడ్డి వర్ధంతి సందర్భంగా గుంతకల్ పట్టణం శివారులోని కొనకొండ్ల రోడ్డులో గల స్వర్గీయ కీర్తిశేషులు ఎల్లారెడ్డి భీమిరెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించిన ఆయన కుమారులు ప్రస్తుతం అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు వై.వెంకటరామిరెడ్డి కీర్తిశేషులు భీమిరెడ్డి మనవరాలు గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి వైయస్సార్ సిపి గుంతకల్లు నియోజకవర్గం యువనాయకులు మంజునాథ రెడ్డి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మసీదు పక్కన పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్ కె గౌస్ఉద్దీన్ తో కలిసి రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్కే గౌసుద్దీన్ తన సొంత ఖర్చులతో కారేపల్లి గ్రామానికి చెందిన నూట పది మందికి రంజాన్ కానుకలను మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణలో తెరాస ప్రభుత్వం హిందువులకు బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ, క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్లకు , ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద ప్రజానీకానికి రంజాన్ కానుక అందించడం జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ మత సామరస్యానికి ప్రతీకగా నిలిపె లక్ష్యంలో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పండగలు అనేవి సంతోషంగా సాంప్రదాయ బద్ధంగా జరుపు కోవాలని అన్నారు. అయితే



పండుగల వేళ నిరుపేద ప్రజానీకం నూతన వస్త్రాలు తెచ్చుకునే పరిస్థితి లేకపోవడం గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయా వర్గాల ప్రజలకు పండగ వేళ బట్టల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు సూచించారు. ఈ పవిత్ర రంజాన్ పండుగను సోదరభావంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్, మాజీ రైతు బంధు కమిటీ కన్వీనర్ హనుమకొండ రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు, జవ్వాజి శ్రీను, అబ్దుల్ మియా, యాకూబ్ పాషా, వార్డు మెంబర్లు గంగరబోయిన సత్యం, బట్టు సుజాత, గంగర బోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

# రామాయణమే మానవజాతికి ఆదర్శం

### భక్తిశ్రద్ధలతో ముగిసిన ధార్మిక కార్యక్రమాలు

**కర్నూలుం, ఏప్రిల్ 8 (యదార్థవాది)** శ్రీమద్రామాయణం లేకపోతే మానవజాతికి ఆదర్శమే లేదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం, గోనవరం గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి.ఈ సందర్భంగా డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడు సర్వమానవాళికి ఆదర్శప్రాయుడని, ఆయన జీవితం సమస్తమానవాళి ఆచరించదగ్గదని ఉద్బోధించారు. అలాగే గోసంరక్షణ ప్రతివ్యక్తి కర్తవ్యంగా భావించాలని పిలుపునిచ్చారు. కుంకుమార్చన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. గీతాప్రచారకులు వైష్ణవ రామశేషయ్య ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ధర్మాచార్యులు అల్లె శివరామిరెడ్డి, సానె పక్కీరారెడ్డి, అర్చకులు వెంకటశేషయ్య, య.రామ



సుబ్బయ్య గడ్డం భాస్కరరెడ్డి గడ్డం శేషిరెడ్డి, జి. హనుమంతు,యు.భాస్కర్, యు.వెంకటసుబ్బయ్య, భూషిరెడ్డి, వెంకటయ్య, సమరసతా సేవా ఫౌండేషన్ ప్రతినిధి యు.శివరామిరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రంగశాయిపేట కాలనీస్ కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షునిగా ఎన్నికైన కర్నే రవీందర్

**రంగసాయిపేటం, ఏప్రిల్ 8 (యదార్థవాది)** వరంగల్ నగరంలో గల 37,41,42,43 డివిజన్ లోని 21 కాలనీల అభివృద్ధికై సమావేశం రంగసాయిపేటలో జరిగినది అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా అధ్యక్షునిగా కర్నె రవిందర్,ప్రధానకార్యదర్శిగా ఎండీ. ఉల్ఫాత్, కోశాధికారి గంగిశెట్టి శ్రీనాథ్, ఉపాదక్షుడిగా శ్రీనివాస్ గుప్తా, అక్కెపెల్లి స్పందాన్ గౌరవ అధ్యక్షుడు జగదీశ్వర్,జాయింట్ సెక్రటరీ బొల్లబోయిన మల్లికార్జున్, పాస్తం బిక్షపతి, నిమ్మల సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరి తేలు రాకేష్, మదూరి సోమయ్య తరగల శ్రీధర్ ,జువ్వాజి సాగర్, సింగారపు ఏలీయా సలహాదారులు అనుమాస్ రాంబాబు, వేల్పుల కొమురయ్య కొమ్ములు, మదూరి చేరాలు అంకం వైకుంఠం, గుగులోత్ విజయ్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ లక్ష్మణ్ యాదవ్, తూర్పాటి రాజారామ్ ప్రశాంత్ ముదుపు చీపురు నర్సయ్య కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ ఇరవై ఒక్క కాలనీ వాసులు నాపై నమ్మకంతో అధ్యక్ష



పదవిని అప్పచెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మన కాలనీలో ఏ సమస్య ఉన్న మా కార్యవర్గ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పూర్తి అయ్యే అంతవరకు మా కమిటీ ముందుండి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ప్రభుత్వపరంగా వచ్చే పథకాలు మీకు వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# బిఆర్ఎస్ నాయకుల పై మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

- అభివృద్ధి అంటే ఏంటి? నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారా?
- నిరుద్యోగ భృతి ఇచ్చారా?
- పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇచ్చారా?
- రైతులకు ఉచిత ఎరువులు ఎక్కడ?



**మోర్తాడ్, ఏప్రిల్ 08 (యదార్థవాది)** మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన TRS(BRS) నాయకులపై మోర్తాడ్ పోలీస్ స్టేషన్ నందు మరియు ACP ఆర్మూర్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల నరేష్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడ్డ BRS ప్రజాప్రతినిధులు జ్ఞానంతో ప్రజలకు పని చేయాలి, విలువలతో కూడిన రాజకీయం చేయాలి, చిల్లరగా వీధి రౌడీల లాగా బాధ్యతలు మరిచి పదేపదే భౌతిక దాడులకు పాల్పడతామని హెచ్చరించడం సిగ్గు చేటు, సరైన వైఖరి కాదు భౌతిక దారులకు పాల్పడితే న్యాయపరమైన పోరాటం చేస్తామని, అభివృద్ధి గురించి మాట్లాడుకుంటే బిఆర్ఎస్ నాయకులు ఇప్పటివరకు ఎన్ని నిరుద్యోగ భృతిని ఇచ్చారు ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారు, ఇంకా పెన్షన్ రాని నిరుపేదలకు రేపటినుండి దరఖాస్తు పెట్టుకున్నట్టయితే ఇవ్వడానికి మీరు సిద్ధమేనా, ఇప్పటివరకు ఎంతమందికి ఏకకాలంలో రుణమాఫీ వచ్చిందో, ఎంతమందికి మోర్తాడు లో ఉచిత ఎరువులు ఇచ్చారో, ఎంతమందికి ఇంటికొక ఉద్యోగం వచ్చిందో వీఆర్ఏలకు న్యాయం జరిగిందా, ఇవన్నీ సంబంధిత బాధితుల్ని వారి సమస్యలను తక్షణమే తీర్చడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? BRS నాయకులారా? అని BRS నాయకులకు మోర్తాడ్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సవాలు విసురుతున్నాం ఇట్టి సవాన్ని స్వీకరించడానికి ముందుకొస్తారా అని ప్రశ్నిస్తూ ఇకమీదట ఇలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని భారతీయ జనతా పార్టీ ద్వారా మిమ్మల్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల నరేష్ ఎంపీటీసీ వడ్డేమ్ ప్రశాంత్ కుమార్, జిల్లా నాయకులు భోగదేవేందర్, గంధం చిన్నయ్య, మండల ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కోరం ప్రకాష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జెడి గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, బద్దం అంజిరెడ్డి, సాగర్ యాదవ్, గంగ మోహన్ ఎలేటి గంగారెడ్డి, మామిడి ముత్యంరెడ్డి, వాల్గోట్ శేఖర్, కొమ్ముల మోహన్ రెడ్డి, మురళి రెడ్డి, మైపాల్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ డిటి సంస్థకు విరాళం అందించిన తిక్కారెడ్డి

**మంత్రాలయం, ఏప్రిల్ 8 (యదార్థవాది)** స్పందించు సాయం అందించు కార్యక్రమంలో రెండు లక్షల యాబై వేలు రూపాయిలు విరాళంగా ఇచ్చిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి. పేద ప్రజలకు సహాయం చేయడంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) సంస్థ చేసున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఆర్ డి టి సంస్థ ఆర్ డి రామేశ్వరి, కోసిగి ఏరియా ఏ టి యల్ క్రిష్ణయ్య, సి ఒ లు నారాయణ, బసవరాజు పాలకుర్తి తిక్కారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాల వేసి సన్మానించారు. అనంతరం ఆర్ డి టి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ గారు జయంతి సందర్భంగా నిర్వహించనున్న ఇండియా ఫర్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆర్ డి టి సంస్థకు పాలకుర్తి తిక్కారెడ్డి రెండు లక్షల యాబై వేలు రూపాయిలు విరాళంగా ఇచ్చారు ఈ మొత్తం డబ్బును అనాథ పిల్లలకు ఉపయోగిస్తాం అని ఆర్ డి టి సంస్థ వారు అన్నారు. అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఆర్ డి టి సంస్థ కు అందరు తోచినంత సహాయము చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర



కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, చిదానంద, క్రిష్ణ, నాగేష్, ఏరిగేరి విరేష్, దేవిడ్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

యువకులు సర్పంచులు గ్రామపంచాయతీ వద్ద సినిమా ప్రదర్శనలు నిర్వహించి గ్రామస్తులకు చూపిస్తున్నారు.శనివారం రాత్రి కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామంలో సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శన నిర్వహించారు.కుటుంబ కలహాలు తల్లిదండ్రులు అక్కాచెల్లెళ్ల బావ మరదలా అనుబంధాలను తెలియజేసే బలగం సినిమాలు చూస్తూ పరువులు కంటతడి పెడుతూ బంధాలు తెలుపుతున్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**కోరుకొండ, ఏప్రిల్ 8(యదార్థ వాది)** మండల కేంద్రమైన కోరుకొండ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పసుపులేటి కాంప్లెక్స్ వద్ద ఆర్యవైశ్య సంఘ నాయకులు కప్పల స్వామి శనివారం సాయంత్రం ఫిల్టర్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశంలో వేసవి తీవ్రత దృష్ట్యా బాటసారులకు ప్రయాణికులకు ఫిల్టర్ కూలింగ్ వాటర్ సరఫరా చేస్తున్నారు. ఈసందర్భంగా స్వామి సేవలను పలువురు అభినందించారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమం



**కోరుకొండ, ఏప్రిల్ 8 (యదార్థవాది)** కోరుకొండ గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజ వీర గణేష్, ఆధ్వర్యంలో అదాని అక్రమాలపై విచారణ కోరుతూ రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ప్రధాని మోడీని ప్రశ్నిస్తూ పోస్ట్ కార్డు ఉద్యమం కోరుకొండ సంత మార్కెట్ వద్ద నిర్వహించారు. అయిల శేషగిరి మాట్లాడుతూ అదాని మోడీ మిత్ర సంబందాన్ని ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీ, మీద మోడీ ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగుతుంది అని ఈ తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ భయపడదన్నారు. అదాని షేల్ కంపెనీలలోకి 20వేల కోట్లు ఎలా వచ్చాయి, అదాని పైన విచారణ జరిపించాలని, అదానికి మోడీ వచ్చాక జరిగిన కార్పొరేట్ రుణమాఫీ, తదితర విషయాలపై ప్రధానిని ప్రశ్నిస్తూ పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టడం జరిగింది అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంపూడి సత్తిబాబు గడ్డం చిట్టిరాజు, సీనియర్ నాయకులు కూరాకుల సత్యనారాయణ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూలం కిషోర్, సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ దూలం అరుణ తేజ, నవనాసి సత్యవేణి, గెడ్డం రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం నగదు అందజేత



**చిలకలూరిపేట, ఏప్రిల్ 8 (యదార్థవాది):** పట్టణములోని అనారోగ్యంతో బాధపడుతున్న ఇరువురికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 13వ వార్డు మద్దినగర్ కు చెందిన షేక్ సుల్తాన్ కు 10వేల రూపాయలు, పక్షవాతంతో బాధపడుతున్న షేక్ అల్లాభక్షుకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం జాన్ సైదా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ వేటపాలెం సూభాని, మాజి కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్, షరీఫ్, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్నదానం



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 8 (యదార్థవాది):** బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం అవినేని దోనవల్లి పుష్పవతి ట్రస్ట్ వేలేరు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ట్రస్ట్ నిర్వాహకులు నందిగం స్వామి మాట్లాడుతు, అవినేని తారకబ్రహ్మం, దోనవల్లి పుష్పవతి ట్రస్ట్ వేలేరు వారి ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో కుల మత వివక్ష లేకుండా 250 నుండి 300 మందికి అన్నదాన ప్రసాదం వితరణ చేయడం జరుగుతుంది. ఇలా గత నాలుగు సంవత్సరాల నుంచి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం వితరణ చేయడం జరుగుతున్నదని తెలిపారు. శనివారం అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు నందిగం స్వామి, యలమంచిలి మూర్తి, మాకినేని శ్రీనివాసరావు, అవిరినేని బుజ్జి, సొంటి నాగరాజు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో రన్ ఫర్ జీసస్ ర్యాలీ

### జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి




**ఉప్పల్, ఏప్రిల్ 8 (యదార్థవాది):** ఉప్పల్ చర్చెస్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన యేసు పునరుత్థాన రన్ ఫర్ జీసస్ ర్యాలీ సమస్త మానవాళి శాప విమోచన పాప పరిహారం కోసం కల్వారి సిలువపై ప్రాణత్యాగం చేసిన యేసు మరణం దినం గుడ్ ఫ్రైడే అనంతరం మరణాన్ని జయించి లేచిన ఈస్టర్ పండుగను పురస్కరించుకుని శనివారం ఉదయం ఉప్పల్‌లో ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్ లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రెవ డాక్టర్ గోన పిలిప్, ప్రెసిడెంట్ డాక్టర్ జంపాల సొలొమోను శ్రీనివాస్, జిడిపల్లి యోహాను, గౌరవాధ్యక్షులు జాన్ వెస్లీ, తేజోమయ, శాంతిమణి, బిసికె దేవదానం, బిషప్ విల్సన్ సింగం, రెవ ప్రకాష్, రెవ యాకోబు, రెవ అగ్రిప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ఆచరణీయం

### పటాన్ చెరులో రన్ ఫర్ జీసస్



**పటాన్ చెరు, ఏప్రిల్ 8 (యదార్థవాది):** ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ సమానత్వానికి దోహదం చేశాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ద్విచక్ర వాహనాల ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఒక్కరి పట్ల ప్రేమ,అనురాగం ఆప్యాయతో మెలగాలని క్రీస్తు తన బోధనల ద్వారా విశ్వవ్యాప్తంగా ప్రచారం చేశారని తెలిపారు. క్రిస్టియన్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో నూతన చర్చిల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వివిధ క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన కాట



**అమీన్ పూర్, ఏప్రిల్ 8 (యదార్థవాది)** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నవ్య ల్యాండ్ మార్క్ కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త శివ గారు కారులో వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ అవ్వడంతో వారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. మండల్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ మున్నా, నవ్య ల్యాండ్ మార్క్ ప్రెసిడెంట్ రమేష్, జాయింట్ సెక్రటరీ రమేష్, సంతోష్, సైది రెడ్డి,జయవర్ధన్ రెడ్డి,గోపాల్, భాను, సురేష్,నాయకులు సుధాకర్, రవీందర్,మహేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఆర్ యువసేన.. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**రామచంద్రాపురం, ఏప్రిల్ 8 (యదార్థవాది)** రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిర నగర్ లో శనివారం ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని,అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని ఎన్ఎంఆర్ సభ్యులు తల్లారి మధు తెలిపారు. యువత శారీరకంగా, మానసికంగా బలోపేతానికి ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ సహకారంతో ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. నీలం మధు యువతకు క్రీడల కొరకు చేతనందిస్తున్నారని అన్నారు.క్రికెట్ మ్యాచ్‌లలో 34 టీములు పాల్గొంటున్నాయని చెప్పారు.ఏప్రిల్14వతేదీన ఫైనల్స్ ఉంటాయని, అదే రోజు విజేతలకు ప్రైజ్ మనీ బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాయకోటి కృష్ణ,వడ్డే నరసింహులు, రాజిరెడ్డి,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తలారి మధు ముదిరాజ్, కురుమ పాండు, తదితరులు పాల్గొన్నారు.

### మాటల మరాఠీ కేసీఆర్..

# లీకేజీ వ్యవహారంలో ఉన్నదంతా మంత్రులే

- రైతులకు నష్టపరిహారం నేటికీ అందలేదు
- బోనకల్,మధిర,ఎర్రుపాలెం క్యాంపు కార్యాలయాల ప్రారంభం

**మధిర, ఏప్రిల్ 8 (యదార్థవాది):** మాయమాటలు చెప్పడంలో సీఎం కేసీఆర్ సిద్ధహస్తుడని మాటలతో గారడీ చేస్తూ మభ్యపెడుతూ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ఆయన మూడోసారి కూడా అధికారం చేపడతామనే భ్రమలో కలలు కంటున్నారని ఆ కలలు కల్లలుగా మిగిలిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బోనకల్,మధిర, ఎర్రుపాలెం మండలాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాలను ఆయన శనివారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సీఎం కేసీఆర్ చేసిన అన్ని వ్యవహారాలను కొత్తగూడెంలో ఆదివారం జరిగే ఆత్మీయ సమ్మేళనంలో ప్రస్తావిస్తానన్నారు. ఆయన కథేంది చరిత్రేంది అనేది ఆధారాలతో సహా సభలో మాట్లాడుతానని తెలిపారు. మధిర నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పర్యటించినప్పుడు పంట నష్ట పోయిన మొక్కజొన్న రైతులకు ఎకరానికి రూ.10వేల పరిహారం ఇస్తానన్నారని తెలిపారు. పక్షం రోజులు గడుస్తున్నా నేటికి ఆ పరిహారం ఏ ఒక్క రైతు సోదరునికి అందలేదని,రైతులకు ఇచ్చిన లక్ష రూపాయలు రుణమాఫీ హామీ ఊసే లేదని ఎద్దేవా చేశారు. లీకేజీ వ్యవహారంలో ఉన్నదంతా బీఆర్ఎస్ పార్టీ మంత్రులేనని సిట్ వారి చుట్టమేనని విమర్శించారు. ప్రతి ఒక్కరికి



న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతోనే ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో శీనన్న క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తనతో పాటు తన వెంట నడిచే నాయకులందరికీ ప్రజల ఆశీస్సులు కావాలని కోరారు. బైక్ ర్యాలీకి విశేష స్పందన పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సం సందర్భంగా మధిర నియోజకవర్గంలో శీనన్న అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి విశేష స్పందన లభించింది. వందల సంఖ్యలో శీనన్న అభిమానులు బైక్ ర్యాలీలో పాల్గొని శీనన్నపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవానికి ముందు బోనకల్ మండలంలోని జానకీపురంలో అంబేద్కర్, బాబు జగజ్జీవనరాం విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# గోకవరంలో.. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

**గోకవరం, ఏప్రిల్ 8 (యదార్థవాది):** గోకవరం గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి ఈ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసినదని ,నిత్యవసర వస్తువుల ధరలు బస్సు చార్జీలు. కరెంటు బిల్లులు ఇంటి పన్ను చెత్త పన్ను నిరుద్యోగము అనేక వ్యవస్థలను సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన సీఎం జగన్ అరాచక పాలనను ఎండగటుతూ శనివారం తారకరామా నగర్ (డ్రైవర్స్ కాలనీలో) తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఈ ప్రభుత్వాన్ని లోపాలను ఎండగట్టారు. ప్రభుత్వం ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుందని, సామాన్యులు బ్రతకలేని పరిస్థితుల్లో ఉన్నామని, ఎప్పుడు ఎలక్షన్స్ వచ్చిన సైకిల్ గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా జగ్గంపేట నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యే అయ్యేలా ఓటు వేస్తామని ప్రతి ఓటరు సంతోషముతో తెలుగుదేశం నాయకులకు ఎదురొచ్చి మరీ స్వాగతం పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ. మాజీ జెడ్పిటిసి పాలూరు బోసు బాబు రాష్ట్ర తెలుగుదేశం



పార్టీ ఎస్సీ సెల్ సెక్రటరీ గునిపే భరత్ గోకవరం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ పోసిన ప్రసాదు. టిడిపి సీనియర్ నాయకులు. మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి. తెలుగుదేశం పార్టీ నాయకులు మేడిశెట్టి వీరబాబు చీకట్ల రాజు. తేగల దావీదు రాజు, చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా గునిపే భాను చంద్ర గునిపే బాల చంద్ర వడ్లపాటి పవన్ బొబ్బర్ల వెంకన్న నందికాళ్ల చిట్టిబాబు ఎన్.దుర్గాప్రసాద్ గునిపే మధు చంద్ర గునిపే కిరణ్ చంద్ర. మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతను.. ఆధ్యాత్మిక మార్గంలో ప్రోత్సహించాలి

### కోరుకొండలో రన్ ఫర్ జీసస్

**కోరుకొండ, ఏప్రిల్ 8 (యదార్థవాది)** యువతను ఆధ్యాత్మిక మార్గంలో ప్రోత్సహించడానికి క్రైస్తవ, క్రైస్తవ సంఘాలు ఐక్యత కోసం గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ప్రాముఖ్యతను లోకానికి చాటడానికి రన్ ఫర్ జీసస్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని సెయింట్ పాల్స్ లూథరన్ సంఘం పశ్చిమ గాను గూడెం ప్యారిస్ పాస్టర్ రెవరెండ్ కృప విల్సన్ అన్నారు. ఆరాధన టీవీ సౌజన్యంతో కోరుకొండ లో గల పశ్చిమ గాను గూడెం, జంబు పట్నం, కోరుకొండ, కాపవరం దేవాలయాలకు చెందిన దైవజనులు ఆయా పరిశుద్ధ దేవాలయాలకు చెందిన పెద్దలు యూత్ సభ్యులు స్త్రీల సమాజం యవ్వన బిడ్డలు, తదితరులు శనివారం ఉదయం 6 గంటల నుండి వీధులలో రన్ ఫర్ జీసస్ అనే నినాదముతో క్రైస్తవ లోకం కదం తొక్కింది. ఈ కార్యక్రమంలో రెవరెండ్ కృపా విల్సన్, రెవరెండ్ కోడి అబ్రహం, రెవరెండ్ లాజరస్ మట్టాడి, సిస్టర్ ఎం జూలీ, రాయుడు నాయకత్వ సారధ్యం వహించగా ఆయా సంఘాల నుండి వందలాదిమంది యువతీ



యువకుల హాజరైనారు. ముందుగా జంబుపట్నం లాజరస్ దేవాలయం నుండి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ ర్యాలీ స్థానిక బస్టాండ్ కోరుకొండ, కాపవరం, పోస్ట్ ఆఫీస్ మీదగా, ఆంధ్ర బ్యాంక్ పశ్చిమ భాను గూడెం సెంటు పాల్స్ లూథరన్ దేవాలయం వద్ద ముగిసింది. చర్చి వద్ద అల్పాహారం ఏర్పాటు చేశారు.

# రైతులను ఆదుకోవడమే లక్ష్యం

### టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైడి శ్రీధర్ గుప్తా

**నర్సాపూర్, ఏప్రిల్ 8 (యదార్థవాది) :** రైతులను ఆదుకోవడమే నా లక్ష్యమని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా పేర్కొన్నారు. కౌడిపల్లిలో శనివారం విలేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. గత రెండు సంవత్సరాలుగా రైతుల వద్ద తడిసిన ధాన్యం,ముక్కిన ధాన్యం కొనుగోలు చేసి రైతు బాంధవుడిగా నిలిచిన ఏకైక వ్యక్తి పైడి శ్రీధర్ గుప్తా అని రైతులే రోడ్లపై దిగి ధర్నాలు రాస్తా రోకోలు చేస్తున్న విషయం తెలిసిందన్నారు. సివిల్ సప్లై వారు పర్మిషన్ ఇస్తే రెండు సీజన్లకు కలిపి మక్తమాసాంపల్లిలో నిలువ ఉన్న 300 కింటాల బియ్యాన్ని సప్లై చేస్తా అని. లేనిపక్షంలో హైకోర్టును



ఆశ్రయిస్తానని తెలిపారు. నథింగ్ నిత్యం రైతులతో కలిసి ఉండి ఒక రైతుగా, ప్రజల మనిషిగా ఆదుకుంటే గిట్టని వారు తనపై ఆరోపణలు చేసి రైతులకు అన్యాయం చేయడం ఏమిటన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఎక్కడ లేనివిధంగా ప్రతి రైతు కలిసిన ధాన్యం తన వద్దకు తీసుకువచ్చి ఇంకా ఇస్తే వెనకడుగు వేయకుండా రైతుల వద్ద వడ్లు తీసుకుంటే మరోపక్క కొందరు శ్రీధర్ గుప్తా తీసుకోవడం ఏమిటని అడ్డుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మంత్రి హరీష్ రావుల దృష్టికి ప్రజలే తీసుకెళ్లి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

# కుంట్లూర్ లో ఉద్రిక్తత.. సీపీఐ నాయకుల అరెస్ట్ విడుదల

**హయత్ నగర్, ఏప్రిల్ 8 (యదార్థవాది)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు రెవిన్యూ పరిధి రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీలో పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై నరసింహతో కలసి విలేకరుల సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ సిపిఐ నాయకులు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు తమకు సమాచారం అందిందని గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇళ్ల స్థలాలు వస్తాయనే భ్రమలో ఉన్నారని ఖచ్చితంగా పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించడం జరుగుతుందని రాచకొండ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉండగా సమావేశాలు నిర్వహించడం నలుగురు ఒకేచోట గుమి కూడడం చట్టరీత్యా నేరమన్నారు. ఇక్కడ సమావేశం నిర్వహించాలన్న ఆలోచన విరమించుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. స.ఆవేశానికి సన్నద్ధమైన సిపిఐ పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారన్న సమాచారం అందుకున్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పార్టీ శ్రేణులతో అక్కడికి చేరుకున్నారు. సీపీఐ నాయకులు యాదిరెడ్డి హయత్ సీఐతో మాట్లాడుతూ తాము చట్టాలను గౌరవిస్తామని 144 సెక్షన్ అమల్లో ఉంది కనుక సభలు సమావేశాలు నిషిద్ధమని చెప్పడంలో తప్పు లేదన్నారు. రెవిన్యూ అధికారులు చెప్ప వలసిన మాటలను పోలీసులు చెప్పడం ఏంటని రెవెన్యూ అధికారులు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు వచ్చి ఇది ప్రైవేటు భూమి అని చెప్పాలని అప్పుడు తాము స్పందిస్తామన్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని వాటిపై చర్యలు తీసుకునే రెవెన్యూ



అధికారులు ఏం చేస్తున్నారన్నారు. మండల పరిధిలో పలు సర్వే నంబర్లలో గల ఎకరాల కొద్ది ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సిఐ దృష్టికి తీసుకువెళ్లారు. పోలీసులకు తాము పూర్తిగా సహకరిస్తున్నామని చట్టాలను గౌరవిస్తామని ఇక్కడ సమావేశం ఏర్పాటు చేయాలనే ఆలోచన లేదని యాదిరెడ్డి పోలీసులకు తెలిపారు. సిపిఐ నాయకులను అరెస్టు చేస్తున్నారనే భావనతో గుడిసెల్లో ఉన్న మహిళలు సిపిఐ పార్టీ నాయకులకు మద్దతుగా భారీగా రోడ్లపైకి చేరుకున్నారు. భూమికి సంబంధించిన కేసు కోర్టులో ఉన్నదని దానిపై తాము న్యాయపోరాటం చేస్తున్నామని ఇక్కడ సమావేశం ఏర్పాటు చేయడం లేదని సిపిఐ నాయకులు తెలియజేయడంతో పోలీసులు వెనుదిరిగి వెళ్ళిపోయారు. సమావేశంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ సిపిఐ నాయకులు సామిడి శేఖర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ హరి సింగ్ నాయక్ దాసరి ప్రసాద్ సైదులు చిర్రా శేఖర్ ఆమనగంటి వెంకన్న దాసరి నారాయణ పాల్గొన్నారు.



నల్లకుంట పద్మ కాలనీలో శనివారం మధ్యాహ్నం ఓ భారీ వృక్షం అకస్మాత్తుగా నేల కూలింది. ఆ వృక్షం అక్కడే ఉన్న కారు పై పడటంతో అది పూర్తిగా ధ్వంసం అయింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రాణా నష్టం తప్పింది. ఈ మారకు సమాచారం అందుకున్న జిహెచ్ఎంసి డిఆర్ఎఫ్ వృధాలు అక్కడికి చేరుకొని వృక్షాన్ని మిషన్లకు కట్ చేసి అక్కడి నుంచి తరలించారు.

*-నల్లకుంట, ఏప్రిల్ 8 (యదార్థవాది)*

## సుంకరయ్య కుటుంబాన్ని పరామర్శించిన బత్తుల



**కోరుకొండ, ఏప్రిల్ 8 (యదార్థవాది)** రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామానికి చెందిన ఖండవల్లి పెద్ద సుంకరయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం 25 కేజీల రైస్ బాగ్ అందించారు. వీరితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకం

### ద్విచక్ర వాహనాలకు ప్లకార్డ్ ల ద్వారా అవగాహన

**విశాఖపట్నం, ఏప్రిల్ 8(యదార్థ వాది)** భీమిలి ఆనందపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆనందపురం మార్కెట్ ఫ్లైఓవర్ నందు హెల్మెట్ లేని వాహనదారులకు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్



ధరించడం వలన ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే ప్రాణాలు కాపాడుకోవచ్చుని, హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని గత సంవత్సరం హెల్మెట్ లేకపోవడం వల్ల 147 మంది ద్విచక్ర వాహనదారులు మరణించారని,అందువల్ల వాహనదారులు అందరూ హెల్మెట్ ని విధిగా ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించి తమ ప్రాణాలను కాపాడు కోవాలని అనందపురం ట్రాఫిక్ పోలీస్ వారు ద్విచక్ర వాహనదారులకు ప్లకార్డుల ద్వారా శనివారం అవగాహన కల్పించారు.

## మోడీ సభకు తరలిన నాగారం నేతలు



**కీసర, ఏప్రిల్ 8 (యదార్థవాది)** భారతీయ జనతా పార్టీ తలపెట్టిన బహిరంగ సభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు నాగారం మున్సిపాలిటీ నుంచి భారీగా బయలుదేరడం జరిగింది. శనివారం హైదరాబాద్ లోని జింఖానా గ్రౌండ్స్ లో జరిగే సభలో పలు అభివృద్ధి పనులు నరేంద్ర మోడీ ప్రారంభిస్తూ వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ నాయకులు నక్క కిషోర్,జూపల్లి నరేష్, నాగారం మున్సిపాలిటీ కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, సురేష్, కేశవరెడ్డి, మారిష్ శ్రీనివాస్, నాగమల్లేశ్వర రావు, మధుసూదన్, మున్సిపల్ అధ్యక్షులు వేణు,జంగారెడ్డి, యాదగిరి, భార్గవి, కళ్యాణి, భాను, బిజెపి కార్యకర్తలు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ లో.. మరో మూడు డయాలసిస్ యంత్రాలు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 8 (యదార్థవాది)** జిల్లా కేంద్రంలోని బలగ రిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధి బాధితుల కోసం మరో మూడు డయాలసిస్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నట్లు రిమ్స్ డిప్యూటీ సూపరెంట్ డాక్టర్ ఎల్ ప్రసన్నకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ పేషంట్ల కోసం 20 పడకల విభాగం పనిచేస్తుందని తెలిపారు. రోజుకి 50 మంది కిడ్నీ బాదిత రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

### సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరావు

**అనంతగిరి, ఏప్రిల్ 8 (యదార్థవాది)** మండల వ్యాప్తంగా రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారని అమీనాబాద్ గ్రామ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు అన్నారు. అన్ని గ్రామంలో పరిశీలించి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వరి కోతలు మొదలయ్యాయి. పది రోజులైనా నేటికీ



గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఒకపక్క ఉరుములు మెరుపు మబ్బులు పట్టి వాతావరణం చల్లబడి వానలు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ పరిశోధకులు చెబుతున్న. రైతుల్లో గుండె గుబుల్లమని పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. కనుక తక్షణమే ప్రభుత్వం స్పందించి వెంటనే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు గిట్టుబాటు ధర అందించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రైతులు దళారి చేతిలో మోసపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రోజుకొక ధరతో దళారులు రైతులను మోసపూరి మాటలతో దండు కుంటున్నారని తెలియజేశారు. అందుకే తక్షణమే ఐకెపి కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.